# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA


ఆదివారం SUNDAY | 9.2.2025 | హైదరాబాద్ HYDERABAD | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 245 ‖ వెల (Price) రూ.8.00 | పేజీలు: 12+4+32 పేజీల ఆదివారం అనుబంధం Pages: 12+4+32 Pages SUNDAY supplement | PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD www.ntnews.com /ntdailyonline


# 1.99% ఓట్లతో ఆప్ ఓటమి

**ఢిల్లీలో బీజేపీదే గెలుపు**

- 27 ఏండ్ల తర్వాత దేశ రాజధానిలో అధికారం
- 70 స్థానాలకు గానూ 48 సీట్లు కమలం కైవసం
- ఆమ్ ఆద్మీకి 22 సీట్లు, కాంగ్రెస్‌కు హ్యాట్రిక్ '0'
- న్యూఢిల్లీలో ఓటమి పాలైన అరవింద్ కేజ్రీవాల్
- సిసోడియా, సత్యేంద్ర జైన్‌కూ తప్పని ఓటమి






ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కమలం వికసించింది. రెండున్నర దశాబ్దాల తర్వాత హస్తినలో బీజేపీ అధికారాన్ని చేజిక్కించుకుంది. 2 శాతం కంటే తక్కువ ఓట్లతో అధికార ఆమ్‌ఆద్మీ పార్టీ పరాజయం పాలైంది. 70 స్థానాల్లో బీజేపీ 48 స్థానాలను కైవసం చేసుకోగా, ఆప్ 22 స్థానాలకే పరిమితమైంది. అరవింద్ కేజ్రీవాల్, మనీశ్ సిసోడియా, సత్యేంద్ర జైన్ వంటి ఆప్ ప్రముఖులంతా ఓటమి చవిచూశారు. కాంగ్రెస్ పార్టీ ఈసారి కూడా 'సున్నా' స్థానాలతో హ్యాట్రిక్ సాధించింది. పార్లమెంట్ ఫలితాలను కూడా కలిపితే 'సున్నా'ల్లో డబుల్ హ్యాట్రిక్ అందుకుంది. దారుణంగా ఓడినప్పటికీ హస్తం పార్టీ సాధించిన ఓట్లు బీజేపీ విజయానికి, ఆప్ ఓటమికి కారణమయ్యాయి. ఇండియా కూటమి పార్టీలు విడిగా పోటీ చేసి బీజేపీకి దేశ రాజధానిలో అధికారాన్ని అప్పగించాయి. › 6



పోలీసులు ఎన్ని అడ్డంకులు సృష్టించినా ఛేదించుకొని ఫార్మా వ్యతిరేక పోరాట సమితి రైతులు శనివారం ఆందోళనకు దిగారు. తమ భూములు ఇచ్చేది లేదంటూ రంగారెడ్డి కలెక్టరేట్ ప్రధాన గేటు ఎదుట బైఠాయించి దీక్ష చేశారు.

# భూ సేకరణపై రగిలిన రైతన్న

**భూములు ఇయ్యం తెగేసి చెప్తున్న జనం**

- పోలీస్ పహారాలో హకీంపేట భూముల సర్వే
- రంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట ఫార్మా రైతుల దీక్ష
- కొడంగల్ లిఫ్ట్ సర్వేను అడ్డుకున్న కాట్రేవుపల్లి
- శివన్నగూడెం ముంపు బాధితుల ఆందోళన

**సీలింగ్ భూములపై సర్కార్ కన్ను**

- పారిశ్రామిక పార్క్‌కు మరో 199 ఎకరాలు
- సేకరణకు నోటిఫికేషన్ జారీ చేసిన ప్రభుత్వం
- 131మందిలో దళిత, గిరిజనులే అత్యధికం

ఓ వైపు నిర్బంధ భూ సేకరణకు రాష్ట్ర ప్రభుత్వం కాలుదువ్వుతుండగా ఎట్టి పరిస్థితుల్లోనూ తమ బతుకుదెరువైన భూములను వదులుకునేది లేదని బాధిత రైతులు తెగేసి చెప్తున్నారు. 'ప్రాణాలైనా ఇస్తాంగాని.. భూములిచ్చేది లేదని తేల్చిచెప్తున్నారు. రంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట ఫార్మా వ్యతిరేక పోరాట సమితి రైతులు శనివారం దీక్షకు దిగారు. నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకానికి భూములు ఇవ్వబోమని కాట్రేవుపల్లి రైతులు భూ సర్వేకు వచ్చిన అధికారులను అడ్డుకున్నారు. తమకు న్యాయం జరిగే వరకూ ప్రాజెక్టు కట్ట మీది నుంచి కదలబోమని శివన్నగూడెం ప్రాజెక్టు ముంపు గ్రామం నర్సిరెడ్డిగూడెం భూ నిర్వాసితులు మూడో రోజూ పథకం పనులను అడ్డుకున్నారు. › 2



## నాడు దీక్షలు చేసి..నేడు విస్మరిస్తరా?

- ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చేసింది రాజకీయమా? న్యాయపోరాటమా?
- మల్లన్నసాగర్ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించే బాధ్యత ముఖ్యమంత్రిదే
- బీఆర్‌ఎస్ హయాంలోనే 90శాతం పునరావాసం, మౌలిక వసతులు పూర్తి
- మిగతా 10% పనులు పూర్తిచేయండి.. సీఎంకు మాజీ మంత్రి హరీశ్ లేఖ

› 5

# రేవంత్.. ఐరన్‌లెగ్ సీఎం!

'ఢిల్లీకి పోయి కాంగ్రెస్‌కు గుండుసున్నా తెచ్చిండు'



తెలంగాణ భవన్‌లో శనివారం నిర్వహించిన వికారాబాద్ నియోజకవర్గ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

- మహారాష్ట్ర నుంచీ పార్టీ పతనాన్ని శాసించిండు
- రాబోయే రోజుల్లో ఇంకా దానిని కొనసాగిస్తడు
- దేశంలో బీజేపీని గెలిపిస్తున్న రాహుల్‌గాంధీ
- మోదీకి, బీజేపీకి ఆయనే అతిపెద్ద ప్రచారకర్త
- బీఆర్‌ఎస్ నుంచి మోసగాళ్లంతా వెళ్లిపోయారు
- ఇప్పుడున్నది నికార్సైన కార్యకర్తలు, నాయకులే
- పవర్ కోసం పార్టీ మారే అవకాశవాదులు వద్దు
- కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- స్థానిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించాలి
- రాష్ట్ర ప్రజల ఆశీర్వాదంతో కేసీఆర్ మళ్లీ వస్తారు

'సిర్పూర్ కాగజ్‌నగర్, వికారాబాద్ నియోజకవర్గాల పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో కేటీఆర్ దిశానిర్దేశం'


హైదరాబాద్, ఫిబ్రవరి 8 (నమస్తే తెలంగాణ): ఐరన్‌లెగ్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీ ఎన్నికల ప్రచారానికి పోయి కాంగ్రెస్‌కు గుండుసున్నా తీసుకొచ్చారని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు ఎద్దేవా చేశారు. రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ పతనాన్ని మహారాష్ట్రలో ప్రారంభించి ఢిల్లీలో ముగించారని, రాబోయే రోజుల్లో ఇంకా దాన్ని కొనసాగిస్తారని విమర్శించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ దేశంలో బీజేపీని గెలిపిస్తూ వస్తున్నారని ఎద్దేవా చేశారు. ఈ దేశంలో నరేంద్రమోదీకి, బీజేపీకి అతిపెద్ద కార్యకర్త రాహుల్‌గాంధీయేనని చెప్పారు. బీఆర్‌ఎస్ నుంచి మోసగాళ్లంతా వెళ్లిపోయారని, ఇప్పుడు నికార్సైన కార్యకర్తలు, నాయకులు మాత్రమే ఉన్నారని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు వ్యాఖ్యానించారు. అధికారం కోసం పార్టీలు మారే అవకాశవాదుల గురించి మాట్లాడాల్సిన, ఆలోచించాల్సిన అవసరం తమకు లేదని చెప్పారు. ప్రతిపక్షంలో ఉన్నా తమ పార్టీతో కలిసి నడిచేందుకు ముందుకొచ్చిన నాయకుడు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ అని పేర్కొన్నారు. తెలంగాణ సమాజం, › 3వ పేజీలో



**సాగునీళ్లందక.. పశువులకు మేతగా..**

ఎస్సారెస్పీ కాల్వల నుంచి కాళేశ్వరం నీళ్లు రాక వేసిన పంట నాట్ల దశలోనే ఎండిపోయింది. చివరికి చేసేదేం లేక పొలాన్నే పశువులకు మేతగా వదలాల్సి వచ్చింది. సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండలం నూర్జహాన్‌పేటకు చెందిన రైతు కిన్నెర వీరయ్య నాలుగెకరాల్లో పెట్టిన వరి నాట్లు ఎండిపోవడంతో శనివారం ఇలా పశువులను మేపాడు. - పెన్‌పహాడ్

# దరఖాస్తుల పరేషన్!


ప్రజాపాలన కార్యక్రమంలో సమర్పించిన మాన్యువల్ దరఖాస్తులను పరిశీలించి దరఖాస్తుల ఆధారంగానే కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్టు తెలిసింది. అందుకే డూప్లికేట్ ప్రక్రియను నివారించేందుకు మీసేవా కేంద్రాల ద్వారా మరోసారి కొత్త దరఖాస్తుల స్వీకరణను నిలిపివేసింది.

- రేషన్‌కార్డులపై ప్రభుత్వం రోజుకోమాట
- దరఖాస్తు చేసుకోవాలని శుక్రవారం వెల్లడి
- మీ సేవ కేంద్రాలకు పరుగులు తీసిన జనం
- దరఖాస్తులు తీసుకోని మీ సేవ అధికారులు
- నిరుత్సాహంతో వెనుదిరిగిన ప్రజలు

హైదరాబాద్, ఫిబ్రవరి 8 (నమస్తే తెలంగాణ): కొత్త రేషన్‌కార్డుల కోసం దరఖాస్తులు చేసుకోవాలని ప్రభుత్వం చేసిన ప్రకటన జనాలకు నిరాశనే మిగిల్చింది. దరఖాస్తులు స్వీకరించాలని శుక్రవారం పౌరసరఫరాలశాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ సూచించడంతో శనివారం జనం మీ సేవ కేంద్రాలకు పరుగులు తీశారు. మళ్లీ ప్రభుత్వం దరఖాస్తుల స్వీకరణను ఎప్పుడు నిలిపివేస్తుందో అనే ఆందోళనతో ఉదయం నుంచే మీ సేవ కేంద్రాల ముందు బారులుతీరారు. కొత్త కార్డులు మంజూరవుతాయని ఆశతో కొందరు, కార్డుల్లో మార్పుల కోసం మరికొందరు రోజంతా నిరీక్షించారు. మీసేవ కేంద్రాలకు పరుగులు పెట్టిన జనాలకు అధికారుల ఝులక్ ఇచ్చారు. దరఖాస్తులు తీసుకోవడం లేదంటూ చేతులెత్తేశారు. దరఖాస్తులు స్వీకరించాలని తమకు ఎలాంటి ఆదేశాలు అందలేదని తేల్చిచెప్పారు. గ్రామసభల్లో దరఖాస్తుల ఆధారంగానే కొత్త రేషన్‌కార్డులను ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తున్నదని, మీ సేవలో దరఖాస్తుల స్వీకరణను నిలిపివేసిందని నోటీసులు పెట్టారు.. దీంతో మీ సేవ కేంద్రానికి వచ్చిన › 5వ పేజీలో

# పనుల్లేవ్.. పైసల్లేవ్.. పదవుల్లేవ్



**నిర్వేదంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు**

## సర్కారు నిధులివ్వదు.. బయట అప్పు పుట్టదు

- పథకాలనూ సక్కగా అమలు చేయడం లేదు.. హైడ్రా విధ్వంసంతో ప్రజలు దూరమయ్యారు
- ప్రజల్లోకి వెళ్దామంటేనే భయంగా ఉంది.. సర్పంచ్ ఎన్నికల్లో ఏ ముఖంతో ఓట్లు అడగాలి
- ఏకగ్రీవాలు చేయాలని ఆదేశాలిస్తే సరిపోతుందా.. ఎమ్మెల్యేల్లో ఆందోళన.. అంతర్గతంగా చర్చలు

హైదరాబాద్, ఫిబ్రవరి 8 (నమస్తే తెలంగాణ): ఇటీవల జరిగిన సీఎల్పీ భేటీ అనంతరం కాంగ్రెస్ ఎమ్మెల్యేల్లో అంతర్మథనం మొదలైనట్టు తెలుస్తున్నది. అధికారంలో ఉన్నామా? లేక ప్రతిపక్షంలో ఉన్నామా? అన్న సందిగ్ధత వారిలో నెలకొన్నది. పనుల్లేవు.. పైసల్లేవు.. పదవులు అంతకన్నా లేవు. ఇవేవీ లేకుండా ఇక రాజకీయం చేసేదెట్లా అంటూ వారు తమ సన్నిహితుల వద్ద ఆందోళన వ్యక్తం చేస్తున్నట్టు సమాచారం. ప్రభుత్వ పరిస్థితి చూసి బయట అప్పు కూడా పుట్టడం లేదంటూ వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ ప్రభుత్వం కనీసం పథకాలనైనా సరిగ్గా అమలు చేసి ఉంటే పరిస్థితి కొంత మెరుగ్గా ఉండేదని అభిప్రాయపడుతున్నారు. హైడ్రా పేరుతో చేసిన, చేస్తున్న విధ్వంసంతో రియల్‌ఎస్టేట్ రంగం కుప్పకూలిందని, ప్రజల్లో తీవ్ర వ్యతిరేకతకు కారణమవుతున్నదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధి లేదు, పథకాల్లేవు ఏం చెప్పి ప్రజల్లోకి వెళ్లాలంటూ ఆవేదన చెందుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో › 5వ పేజీలో

# డీటీసీ అక్రమ ఆస్తులు రూ.4 కోట్లు

- మార్కెట్ రేటుతో పోల్చితే రూ.50 కోట్లపైనే విలువ
- వరంగల్ డీటీసీ పుప్పాల శ్రీనివాస్‌ను అరెస్ట్ చేసిన ఏసీబీ

› 5

# అక్రమ వసూళ్లు ఆపండి

*లేదంటే ఆత్మహత్యే శరణ్యం*

- ఇసుక రీచ్‌ల వద్ద లోడుకు 3 వేలు అదనంగా వసూలు చేస్తున్నరు
- రూ.12 వేల దాకా దండుకొని లారీల్లో ఓవర్ లోడ్ నింపుతున్నరు
- రోజుకు రూ.2.30 కోట్ల దోపిడీ
- గనుల శాఖ ముఖ్య కార్యదర్శికి లారీ యజమానుల వినతిపత్రం
- కొత్త ఇసుక పాలసీ వద్దని విజ్ఞప్తి

› 5